# చలం సాహిత్యం




రంగనాయకమ్మ

# చలం సాహిత్యం

[ వ్యాసాలూ, ప్రశ్నలూ - జవాబులూ ]

రంగనాయకమ్మ

స్వీట్ హోమ్ పబ్లికేషన్స్
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

**చలం సాహిత్యం**
( వ్యాసాలూ, ప్రశ్నలూ - జవాబులూ)

**పేజీలు : 119** (1/8 డెమ్మీ సైజులో)
**ధర : 30** రూ. లు

1 వ ముద్రణ : 1982 జూన్
2 వ ముద్రణ : 1997 నవంబరు
3 వ ముద్రణ : 2008 ఆగస్టు

అట్ట మీద
చలం ఫోటో : **వజీర్ రహ్మాన్**

కంపోజింగ్ & పేజ్ మేకప్:
**ఎన్.రఘురామయ్య**

ముద్రణ:
**చరితా ఇంప్రెషన్స్**, 1-19-1126/బి,
ఆజామాబాద్ ఇండస్ట్రికల్ ఏరియా,
హైదరాబాదు - 500 020

ప్రతులకు:
**అరుణా పబ్లిషింగ్ హౌస్**
ఏలూరు రోడ్డు
**విజయవాడ - 520 002.**
(ఫోన్: 0866 - 2431181)

రంగనాయకమ్మ అడ్రసు:
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# విషయ సూచిక

## ముందు మాట

పేజీ నం.

**1.** చలం రచనల వివరాలు ........................................................ **5**

**2.** చలం నవలలు ......................................................................... **8**
( 2008 జనవరిలో రాసినది)

**3.** ' స్త్రీ స్వేచ్ఛ' గురించి చలం ( 1983 సెప్టెంబర్‌లో) ............ **42**
★ చలం సమకాలీన - రచయితల
దృష్టిలో ' స్త్రీ స్వేచ్ఛ!' - 52

**4.** చలం సాహిత్యం గురించి .... ............................................... **56**
( ప్రశ్నలూ - జవాబులూ)
★ ' ది డెక్కన్ క్రానికల్' దిన పత్రిక నించి - 56
★ ' ఆంధ్ర జ్యోతి' వార పత్రిక నించి - 57
★ ' కళా సౌరభం' మాస పత్రిక నించి - 78
★ ' ఆంధ్ర ప్రభ' దిన పత్రిక నించి - 83
★ ' రంజని' వార్షిక సంచిక నించి - 83

**5.** చలం గారి ' స్త్రీ'................................................................. **92**
( రేడియో ప్రసంగం, 1972 .........)

**6.** చలం గారి ' బిడ్డల శిక్షణ' కు, నేను రాసిన ' ముందు మాట' **94**
( 1976 అక్టోబరులో)

**7.** చలం గారి ' స్త్రీ' కి, నేను రాసిన ' ముందు మాట'............. **105**
( 1979 జూన్‌లో)

**8.** చలం వెళ్ళిపోయారు ......................................................... **112**
( 1979 మే)

**9.** చలం, శ్రీశ్రీల 'గ్రంథ చౌర్యాల' గురించి ఒక వివాదం ......... **115**
( 1981 డిసెంబరు)

★

# ముందు మాట

**( 3 వ ముద్రణకు రాసినది)**

'**చ**లం సాహిత్యం గురించి, కొన్ని ప్రశ్నలకు నేను ఇచ్చిన జవాబులు గతంలో ఐదు పత్రికల్లో వచ్చాయి. అవి అన్నీ ఈ పుస్తకంలో వున్నాయి.

చలం ' స్త్రీ' నీ, ' బిడ్డల శిక్షణ' నీ, మా 'స్వీట్ హోమ్ పబ్లికేషన్స్' ద్వారా ప్రచురించినప్పుడు, వాటికి ' ముందు మాటలు' రాశాను. అవి కూడా ఇందులో వున్నాయి.

చలం రచనల్లో **8** నవలల మీద, ఈ మధ్యనే, 2008 జనవరిలో, ఒక వ్యాసం రాశాను. అది, **' వార్త'** దిన పత్రికలో, ఆదివారం సంచికల్లో 16-3-2008 నించీ సీరియల్‌గా వచ్చింది. ఆ వ్యాసం కూడా ఈ పుస్తకంలోకి చేరింది.

చలం సాహిత్యం గురించి, ఇతర సందర్భాల్లో రాసిన వ్యాసాలు కూడా ఇందులో వున్నాయి.

ఈ పుస్తకంలో, గత 2 వ ముద్రణ వరకూ వున్న 2 వ్యాసాల్ని, ఈ 3 వ ముద్రణలో తీసేశాను. ఎందుకంటే, ఆ వ్యాసాలు, **' నిశిత పరిశీలనా, దగాకోరు పరిశీలనా?'** అనే నా వేరే పుస్తకంలో వున్నాయి.

**ఆ వ్యాసాలు ఇవీ:**

(1) సాహిత్య విమర్శలో, మార్క్సిస్టు దృక్పథం ఎలా వుంటుంది?

(2) మార్క్సిస్టు దృక్పథంతో చలాన్ని పరిశీలించడం ఎలా?

ఇవి, వేరే పుస్తకంలో వున్నాయి కాబట్టి, ఇక్కడి నించి తీసేశాను.

రంగనాయకమ్మ

7-7-2008

# 1. చలం రచనల వివరాలు

## నవలలు -8

1. శశిరేఖ
2. వివాహం
3. మైదానం
4. దైవమిచ్చిన భార్య
5. బ్రాహ్మణీకం
6. అరుణ
7. అమీనా
8. జీవితాదర్శం

## కథలు - 98

1. ప్రేమ పర్యవసానం
2. వాణీ - ఏ స్టడీ
3. అవతారమా?
4. ఆమె త్యాగం
5. మామగారి మర్యాద
6. చిరుగు గౌను
7. అదృష్టం
8. ఆశాశ కురుపు
9. భాషన్నా తెలీదు
10. మోసం చేసిందా?
11. యవనవ్వనం
12. రెడ్డి రంగమ్మ
13. మధుర మీనాక్షి
14. ఆర్గ్యుమెంటు
15. లక్ష్మి ఉత్తరం
16. వితంతువు
17. నాయుడు పిల్ల
18. సుశీల
19. నేను చేసినపని
20. భార్య
21. శేషమ్మ
22. రామ భక్తుడు
23. అప్పుడూ-ఇప్పుడూ
24. దోష గుణం
25. జెలసీ
26. మణి
27. నేనేం చేశాను?
28. బిడ్డ
29. ఏం తప్పు?
30. భోగం మేళం
31. అట్ల పిండి
32. అభినవసారంగధర
33. కలియుగ ధర్మం
34. నాటకం
35. పాటకచ్చేరి
36. నా మొదటి క్రాఫ్
37. రావణ దర్శనం
38. విచిత్ర నళీయం
39. సినిమా సాయం
40. ముక్కాలి పీట
41. అనుసూయ
42. చుక్కమ్మ
43. ఆత్మార్పణ
44. ఈ లోకం
45. ఉషారాణీతో ఇంటర్వ్యూ
46. ఒరేయ్, వెంకట చలం!
47. ఓ పువ్వు పూసింది
48. కర్మమిట్లా కాలింది
49. కళ్యాణి
50. జానకి
51. పతివ్రత
52. పాప ఫలాలు
53. 1960
54. మనోహర ప్రజ్ఞ
55. లంచం
56. వాళ్ళు నలుగురూ
57. వెన్నెల తోటలు
58. సీతయ్య
59. సుగంధి
60. శమంతకమణితో ఇంటర్వ్యూ
61. హంకో మహబత్
62. హంపీ కన్యలు
63. దయ్యాలు
64. ఆత్మహత్య
65. కొత్త చిగుళ్ళు
66. ఒంటరితనం
67. దెయ్యమేనా?
68. ఎందుకు?
69. కర్మఫలం
70. కళారాధన

71. ఆ రాత్రి
72. ఎదగనే లేదు
73. అమ్మగారి అవసరం
74. ఎరుకలమ్మ
75. హరిజన సమస్య
76. మచ్చలు
77. పరీక్షలు
78. హిందూ ముసల్మాన్
79. హరిజన విద్యార్థి
80. లక్ష్మిందేవి
81. రుషులూ, యోగులూ
82. మాదిగఅమ్మాయి
83. హత్య విచారణ
84. ముక్తి మార్గం
85. రస పుత్రులు
86. స్టేషన్ పంపు
87. అవసరం లేని ఆపరేషన్
88. కోర్కి
89. ఆమె పెదవులు
90. మర్యాదస్తునికో కథ
91. లిల్లీతో స్నేహం ఎలా అయ్యిందంటే...
92. ఆరంభింపరు...
93. నేనూ, మా ఆవిడా మిగిలాం
94. వేదాంతం
95. సీత తల్లి
96. ఏం తప్పు?
97. తరుణుల చిత్తంబు...
98. పేద రాసి పెద్దమ్మ

## నాటకాలు - 10

1. విడాకులు
2. సావిత్రి
3. చిత్రాంగి
4. త్యాగం
5. మృత్యువు
6. పురూరవ
7. శశాంక
8. మంగమ్మ
9. పద్మరాణి
10. జయదేవ

## నాటికలు - 36

1. ఆడవాళ్ళ ఆకలి
2. ఈర్ష్య
3. జానకి ఆవేదన
4. తెలుగు నవల
5. సత్యం
6. శివం
7. సుందరం
8. హరిశ్చంద్ర
9. భానుమతి
10. పంకజం
11. ద్రౌపది
12. నరసింహావతారం
13. రంగదాసు
14. సత్యవంతుడు
15. వెలయాలి అబద్ధాలు
16. వీరమ్మ
17. స్వతంత్రం
18. కొండడు
19. చివరి కుండ
20. జానకి సమస్య
21. ఏం జబ్బు?
22. ఇన్‌జెక్షన్లు
23. ఆత్మసంపర్కం
24. దేవీప్రసన్నం
25. హంతకుడు
26. స్వర్గ నరకాలు
27. భక్త కుచేల
28. మామయ్యలు
29. యముడి ముందు చలం
30. కుచేలుడు
31. శావలిని
32. సీత అగ్ని ప్రవేశం
33. మిస్ కోమలం
34. పండగ భిక్ష
35. పోలీసు దొంగ
36. ప్రహ్లాదుడు

## ఇతర ముఖ్య రచనలు - 7

1. స్త్రీ
2. బిడ్డల శిక్షణ
3. మ్యూజింగ్స్
4. ప్రేమ లేఖలు (2 సంపుటాలు)
5. బుజ్జి గాడు
6. చలం మిత్రులు
7. చలం (ఆత్మకథ)

### వ్యాసాలు - 30

1. మాన్‌అండ్‌ఉమన్ (ఇంగ్లీషులో)
2. కవి హృదయం
3. మరవరాని మిత్రుడు
4. గురువర్యుడు
5. సినిమా ప్రియులు
6. పిన్నికి లేఖ
7. ఆద్మీ ఫిలిమూ, ఆంధ్ర దేశమూ
8. పుణ్యం — పాపం
9. భయం
10. ద్వేషం — ఈర్ష్య
11. కామం
12. సెక్స్ కంట్రోలు
13. హిందూ పతివ్రత
14. అన్యకాంత లడ్డంబైన
15. ప్లెటోనిక్ లవ్
16. పత్రికలు చేసే అపచారం
17. కవిత్వం దేనికి?
18. బాధ
19. ఆనందం
20. నిగ్రహం
21. అశ్లీలాలూ, బూతులూ
22. స్త్రీలూ, నాట్యరంగం
23. ధర్మంచర
24. ఆదర్శవంతంగా చూపతగినది మానవుడి ప్రేమ
25. సినిమా జ్వరం
26. త్యాగం
27. ఆధ్యాత్మిక దేశము
28. సుందరుల తత్వము
29. ఏది స్వార్థం కాదు?
30. కలా - వాస్తవం

### ఉత్తరాలు - 10

1. చలం ఉత్తరాలు
2. చలం లేఖలు
3. మహాస్థాన్
4. శ్రీ రమణస్థాన్
5. కవిగా చలం
6. చలం మిత్రులకు
7. జలసూత్రంరుక్మిణీ నాథ శాస్త్రికి
8. సూర్యప్రసాద్‌కి
9. జవహర్‌కి
10. జీవన్‌కి

### అనువాద కవిత్వం - 6

1. టాగోర్ "గీతాంజలి"
2. టాగోర్ "ఉత్తరణ"
3. టాగోర్ "ఫలసేకరణ"
4. టాగోర్ "వనమాలి"
5. టాగోర్ "కాన్క"
6. ఉమర్ ఖయామ్ రుబాయీలు

### "ఆధ్యాత్మిక" రచనలు - 10

1. చలం గీతాలు
2. సుధ (కవితలు)
3. వెలుగు రవ్వలు (కథలు)
4. భగవత్ గీత (అనువాదం)
5. అక్షర మణి మాల
6. ధర్మ సాధన (వ్యాసాలు)
7. భగవాన్ స్మృతులు (వ్యాసాలు)
8. జీసస్ జీవితం
9. నిర్వికల్పం
10. మార్తా (నవల) ★

# 2. చలం నవలలు

[ **పా**ఠకులు నాకు రాసే ఉత్తరాల్లో గానీ, స్వయంగా మాట్లాడి నప్పుడు గానీ, గురజాడా - శ్రీ పాదా - చలమూ వంటి రచయితల గురించి మాట్లాడేటప్పుడు, "అందరూ తేలిగ్గానే అర్థమవుతారు గానీ, చలం రచనలు సరిగా అర్థం కావు" అంటారు. కొందరు పాఠకులు ఈ నాటికీ ఆ మాటే అంటారు. అందుకే నాకీ మధ్య చలం నవలల గురించి రాయాలనిపించి ఈ వ్యాసం రాశాను 2008 జనవరిలో. ఈ వ్యాసం **'వార్త'** దిన పత్రికలో ఆదివారం సంచికల్లో 16-3-2008 నించి కొన్ని వారాల పాటు సీరియల్‌గా వచ్చింది.]

చలం గారి నవలలు 8.

1) శశిరేఖ (1921)
2) దైవమిచ్చిన భార్య (1923)
3) మైదానం (1927)
4) వివాహం (1928)
5) బ్రాహ్మణీకం (1937)
6) అరుణ (1938)
7) అమీనా (తెలీదు)
8) జీవితాదర్శం (1948)

మొదటి నవల

## శశిరేఖ

**భా**ష, సరళ గ్రాంథికంలో ఉంటుంది. సంభాషణలు వ్యవహారికంగా వుంటాయి.

"ఒక నాటి సాయంకాలము, పదునారేళ్ళ బాలిక కడవ చేతిలో పట్టుకొని కాలవ వైపు పోవుచుండెను" అనే వాక్యంతో కథ ప్రారంభమవుతుంది. ఆ బాలిక శశిరేఖ. ఆమె శరీర వర్ణనా, ఆ దారి పొడుగునా వున్న ప్రకృతి వర్ణనా. (కథలో చివరి వరకూ ప్రకృతి వర్ణనలు అనంతంగా సాగుతూనే వుంటాయి.)

శశిరేఖ కాలవ దగ్గిరికి చేరేటప్పటికి ఒక 'బాలుడు' పరిగెత్తుకొచ్చి ఆమెని కలుస్తాడు. అతడు కృష్ణారావు. విశాఖపట్నంలో డాక్టరీ చదువు చదువుతున్నాడు. ఇంకా ఒక్క సంవత్సరం చదువు మాత్రమే వుంది. అతనిదీ ఈ వూరే. కాలవ మీద లాకుల దగ్గిర అధికారి కొడుకు అతను.

ఇద్దరూ పచ్చిక మీద సేదదీరి సంభాషణలో మునుగుతారు. వారు ప్రేమికులని చెప్పకనే తెలుస్తుంది.

శశిరేఖకి పదో యేటనే వేరే అతనితో పెళ్ళయింది. ఆ అమ్మాయి ఆ పెళ్ళి వద్దంది. 'నాకు రామారావు తప్ప ఎవరూ వద్దు' అంది.

రామారావు కొంచెం పెద్ద వయసు వాడు. డాక్టరీ చదువుకోసం 'సీమ'కు వెళ్ళి పోయాడు. 'అతను వచ్చేదాకా ఆగుతాను' అంది శశిరేఖ.

శశిరేఖకీ రామారావుకీ ప్రేమ అనీ, వాళ్ళు పెళ్ళి ప్రమాణాలు కూడా చేసుకున్నారనీ, రామా రావు శశిరేఖని తన భార్యగానే ఎంచుకుంటున్నాడనీ, తర్వాత కథలో అక్కడక్కడా తెలుస్తుంది.

( పదేళ్ళు కూడా లేని పిల్లకి, 'ఫలానా వ్యక్తితోనే పెళ్ళి' అనే దృష్టి ఏమిటి? - అని పాఠకులకు ఆశ్చర్యం కలుగుతుంది. కానీ, ఆ తప్పంతా పెద్ద వాళ్ళదే. పిల్లలకు ఊహ కూడా సరిగా రాని దగ్గిర్నించీ పిల్లలతో పెళ్ళిళ్ళ గురించే సరసాలాడుతూ వుంటారు. "నన్ను పెళ్ళి చేసుకుంటావే?" అంటాడు ఒక మేనమామ, రెండేళ్ళయినా లేని పిల్లతో కూడా. "బావని చేసుకుంటావే?" అంటుంది ఒక మేనత్త. అలాంటి సరసాలే గాక, పిల్లలు కళ్ళు తెరిచి నప్పటి నించీ పెళ్ళిళ్ళ ఉత్సవాలూ, ఊరేగింపులూ, సందడులూ చూస్తూనే వుంటారు. పెళ్ళి ఎందుకో తెలియకుండానే, 'బావని చేసుకుంటా' లాంటి మాటలు పిల్లలు వాగుతూ వుంటారు. పిల్లలతో అలా వాగించి పెద్ద వాళ్ళు నవ్వుతూ వుంటారు. అలాంటి చరిత్ర ఎంత వుందో, పదేళ్ళ శశిరేఖ వెనకాల. ఆ పిల్లకి రామారావు ఎందుకో నచ్చాడు. అది 'ప్రేమ' అవదు. అంత చిన్న వయసులో ప్రేమ అనేది అబద్ధం.)

శశిరేఖ చాలా అందమైన పిల్ల - అని వర్ణన సాగుతూ వుంటుంది. అంత అందమూ, అంత ఆవేశమూ ఆ అమ్మాయికి ఎలా వచ్చిందో ... దానికి రచయిత చెప్పే కారణం ఇలా వుంటుంది:

"శశిరేఖ తల్లి బాల్యములో, అత్త వారి ఇంటికి వెళ్ళబోయే ముందు, ఆమె ఇంట్లో వుండి ఎవరికీ తెలియక ఆమె ప్రేమను పొందిన పంజాబు కుఱ్ఱవాని సంగతి తెలిసి యుండుట సాధ్యమైనచో శశిరేఖకు ఎందుకంత అందమో, ఆ చెప్పరాని ఆవేశము లేమిటో, పల్లెటూరి సాధారణపు బాలికకు, తల్లిదండ్రులకు లేని ఆ గుణము లెట్లు వచ్చెనో, తెలిసే యుండును."

( ఎందుకు ఇలాంటి అస్తవ్యస్తపు మాటలు? శశిరేఖ అందానికి కారణం కోసం పంజాబు కుఱ్ఱవాడి దగ్గిరికి పోవాలా? అందాలూ ఆవేశాలూ తెలుగు స్త్రీ పురుషుల దగ్గిర వుండవా? ముస్లింల దగ్గిరో, పంజాబీల దగ్గిరో మాత్రమే వుంటాయా? కథ మధ్యలో ఇలాంటి అస్తవ్యస్తపు వ్యాఖ్యల వల్ల ఎంత ప్రమాదం! పాఠకుల ఆలోచనల్లో, తమ స్వంత మనుషుల గురించి లేనిపోని సందేహాలకు దారి తీస్తుంది. అంతే కాదు, అది శశిరేఖ పాత్రకే ప్రమాదం. 'తల్లి అలాంటిది కాబట్టి, ఈ కూతురు కూడా అదే రకంగా తయారయ్యే

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=1004

* * *

Read other books of Ranganayakamma @

http://kinige.com/kbrowse.php?via=author&id=181